విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర- కూచిపూడి : ఈఏడాది(2023) ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలులో రైతులపట్ల కేంద్రంలోని సిబ్బంది బాధ్యతా యుతంగా ప్రవర్తిస్తూ ఏ విధంగా ఇబ్బంది పెట్టరాదని తహసీల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ హెచ్చరించారు. మొవ్వలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించే వీఆర్వోలు,పిఏసిఎస్ సెక్రటరీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, వి .ఏ.ఏలతో నిర్వహించిన సమావేశంలో పలు సూచనలు ఇచ్చారు. ఈ ఏడాది గోనె సంచుల సరఫరా సమృద్ధిగా ఉంటుందని, మూడు నాలుగు మండలాలు కలిపి గోనె సంచుల సరఫరా కేంద్రాన్ని ఏర్పాటు చేసి అక్కడ ఇన్చార్జిగా డిప్యూటీ తాసిల్దార్ని గాని రెవెన్యూ ఇన్స్పెక్టర్ కానీ నియమిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కంచర్ల శివప్రసాద్, మండల వ్యవసాయ సలహా మండల అధ్యక్షులు మండవరత్నగిరి రావు రావు, కోపరేటివ్ శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ రాజరవి గోపాల్ తదితరులు పలు సూచనలు ఇచ్చారు.

విద్యార్థులకు పలకల పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం పెదపూడి మండల పరిషత్ యూపీ పాఠశాలలో 3, 4, 5 తరగతులకు చెందిన 37 మంది విద్యార్థులకు పవర్ గ్రిడ్ సీనియర్ జనరల్ మేనేజర్ కె. నాగమోహనరావు పలకలను పంపిణీ చేశారు. హెచ్‌ఎం పి. కరుణాకర్ రెడ్డి, సహ ఉపాధ్యాయులు, పవర్ గ్రిడ్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు విద్యార్థి శ్రీమంత్

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెలలో జరిగిన 35వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్ డిస్టిక్ స్కేటింగ్ చాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో డా॥ కె.కె ఆర్ గౌతమ్ విద్యార్థి జి.శ్రీమంత్ జాతీయస్థాయి రోలర్ హాకి క్యాడిట్ టీమ్ జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, జబ్రీనాలు తెలిపారు. శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడతూ డిశంబర్ 10వ తేది నుండి 14వ తేది వరకు ఛండీఘర్ జరిగే 61వ నేషనల్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్‌లో ఎంపికైన శ్రీమంత్ పాల్గొటారన్నారు. అనంతరం శ్రీమంత్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పలువురు అభినందించారు.

15న ఏపీటీఎఫ్ ధర్నా విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఈ నెల 15 వ తేది విజయవాడలో జరగనున్న ఎ.పి.టి.ఎఫ్ దర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎ.పి.టి.ఎఫ్ స్టేట్ కౌన్సిల్ సిహెచ్ ఎన్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎ.పి.టి.ఎఫ్ దర్నా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె ఎస్ సోమేశ్వరమ్మ ఆవిష్కరించి దర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షులు వి సాంబశివరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు డిమాండ్‌ల సాధనకై దర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు ఎం.రామకృష్ణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఆద్వాన స్థితి ఖండిస్తూ దర్నాకు వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల శాఖ అధ్యక్షులు టి వి సుబ్బారావు, మోపిదేవి మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎం శ్యామ్ ప్రసాద్, ఎం.వి రమణ, కె గిరిదర సుబ్బారావు, జి రోహిణి కుమార్, బి శేషగిరి, బి లలిత కుమారి, ఎన్ ధర్మజ్ఞాని, బి కళ్యాణ్ తో పాటు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : సుదీర్ఘ కాలం అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ ఈనెల 15న విజయవాడలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలంటూ ఏపీటీఎఫ్ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.వి. రామారావు పిలుపునిచ్చారు. మొవ్వ మండలం కూచిపూడి శ్రీ సిద్దేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హై స్కూల్లో శనివారం సాయంత్రం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేఎస్ సోమేశ్వరమ్మ, జిల్లా అధ్యక్షులు ఎన్ సాంబశివరావు, నాయకులు బి మాణిక్యాలరావు, ఏ సురేష్ పాల్గొన్నారు.

'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర -కూచిపూడి : మొవ్వ మండలం భట్లపెనుమర్రు సచివాలయం పరిధిలో శనివారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ప్రతి గడపకి వెళ్ళి ప్రజలతో మాట్లాడుతూ.. సంక్షేమం కోసం మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల కరపత్రాలను వాలంటీర్ల పర్యవేక్షణలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, సర్పంచ్ మట్ట ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, వైస్ సర్పంచి చలసాని వెంకటరత్నం, అధికారులు, గ్రామస్తులు తోపాటు పాల్గొన్న మండల, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవనరామ్, డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

టపాసుల విక్రయదారులు నిబంధనలు పాటించాలి : సీఐ

విశాలాంధ్ర-పెడన : టపాసుల విక్రయదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పెడన సిఐ ఎండి హబీబ్ బాషా అన్నారు. దీపావళి పండుగ పురస్కరించుకుని పెడన నియోజకవర్గం పరిధిలో అనుమతులు లేకుండా ఎవరైనా వ్యాపారస్తులు టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కఠిన చర్యలు తప్పవని హబీబ్ భాషా పేర్కొన్నారు. పెడన పట్టణ శివారు గుడివాడ రోడ్డులో రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో ఏర్పాటు చేసిన టపాసుల విక్రయ దుకాణాలను సిఐ హబీబ్ భాషా, పెడన ఎస్ఐ రవిచంద్ర కుమార్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టపాసులు విక్రయ దుకాణదారులకు సిఐ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పెడన నియోజవర్గ పరిధిలో రెవెన్యూ శాఖ సూచించిన ప్రాంతాల్లోని టపాసుల విక్రయ దుకాణాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. టపాసుల విక్రయ దుకాణాల మధ్య దూరం పది అడుగులు ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ధారాళంగా వెలుతురు వచ్చే దుకాణాలు ఉండాలని, ఇసుక బకెట్లు, నేల డ్రమ్ములను దుకాణాలకు అత్యంత సమీపంలో సిద్ధపరచుకోవాలని సూచించారు. విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేసిన వైర్ల వద్ద జాయింట్లు లూజ్ కలెక్షన్లు లేకుండా చూసుకోవాలని సిఐ పేర్కొన్నారు. టపాసుల దుకాణాల్లో చిన్నపిల్లలు, వృద్ధులను పని వారిగా పెట్టుకోరాదని, దుకాణాల ముందు నో స్మోకింగ్ బోర్డులను ఏర్పాటు చేయాలని దుకాణ యజమానులతో పాటు పని చేసే సిబ్బంది దుకాణ పరిసర ప్రాంతాల్లో పొగ త్రాగరాదని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రాంతాల్లోని అనుమతులు తీసుకొని టపాసుల విక్రయి దుకాణాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. టపాసుల విక్రయ దుకాణదారుల నిబంధనలు నిబంధనలు పాటించకపోయిన, అనుమతులు లేకుండా మందు గుండు సామాగ్రి విక్రయించిన, నిలువ చేసిన కట్టిన చర్యలు తప్పు అని సిఐ హబీబ్ భాషా పేర్కొన్నారు

పలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : పలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు వెంటనే ఆపాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ డిమాండ్ చేశారు. సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో శనివారం స్థానిక కోనేరు సెంటర్లో పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని కోరుతూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా లింగం ఫిలిప్ మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు చేయడం చాలా దారుణం అన్నారు. ప్రపంచం దృష్టిలో ఇజ్రాయిల్ ఇవాళ పాలస్తీనాపై చేసే యుద్ధంతో ప్రపంచశాంతికి ఆటంకం కలిగే అవకాశాలు ఉన్నాయని దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇజ్రాయిల్ వెంటనే యుద్ధం ఆపివేయాలని ఆయన కోరారు. గత కొద్ది కాలం నుండి యుద్ధం జరగడంతో పిల్లలు, పెద్దలు మహిళలు పదివేల మందికి పైగా మరణించారని ఆయన వెల్లడించారు, ఐక్యరాజ్యసమితిలో 140 దేశాలు యుద్ధం ఆపాలని ఓటింగ్ వేస్తే, దానికి మన భారతదేశం హాజరు కాకపోవడాన్ని ఆయన తప్పు పట్టారు. ఇప్పటికీ ఇంకా పాలస్తీనా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఇశ్రాయేలుకి అమెరికా యుద్ధానికి ప్రత్యక్షంగానో పరోక్షంగానో సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన విమర్శించారు. ఇజ్రాయిల్ దేశం పాలస్తీనా దేశాన్ని భూభాగం మొత్తాన్ని ఆక్రమించేసిందని, బందీలుగా ఉన్న వారిని విడుదల చేయించుకోలేకపోయిందని, ప్రపంచ దేశాలన్నీ దీనిపై దృష్టి పెట్టి యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఓ.ఎల్‌రావు, మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి ఓడుగు రత్నకుమారి, సీపీఐ నాయకులు మోదుమూడి నాగరాజు, తురక లక్ష్మయ్య, బోరా సుబ్రమణ్యం, సిహెచ్ రాజేష్, సిహెచ్ జయరావు, కొడాలి శర్మ, కొడాలి సుజాత, ఎస్. ధనుంజయరావు, దేవనబోయిన. పాండురంగారావు, కే.చంద్రపాల్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కలాం ఆశయాలు అనుసరణీయం

విశాలాంధ్ర-మచిలీపట్నం : అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్రోద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన మహనీయుడని, ఆయన ఆశయాలు అనుసరణీయమని కలెక్టర్ పి రాజాబాబు కొనియాడారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు శనివారం జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్, మైనార్టీ నాయకులు ప్రభృతులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయుల చరిత్ర చదవాలి, తెలుసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సిలార్ దాదా, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ అచ్చాభ, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ బి.సత్యనారాయణ సింగ్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ కె. రాంబాబు, క్రిస్టియన్ కార్పొరేషన్ డైరెక్టర్ జానీ పాల్గొని ఆజాద్ దేశానికి చేసిన సేవలు కొనియాడారు.

బోసిపోతున్న దీపావళి దుకాణాలు

విశాలాంధ్ర-కూచిపూడి: దీపావళి కొన్ని గంటల వ్యవధిలో వస్తుండడంతో ఈ ఏడాది బాణాసంచా దుకాణాలు కొనుగోలుదారుల కోసం ఎదురుచూసే పరిస్థితి సంభవించింది. కేవలం శని, ఆదివారాలు రెండు రోజులు మాత్రమే విక్రయాలు సాగించాలని అధికారులు ఆదేశించడంతో దుకాణాలు తెరిచిన లైసెన్స్.దారులకు తొలి రోజు నిరాశే ఎదురైంది. మొవ్వ మండలంలో ఏడాది ఏటా కన్నా నాలుగుదుకాణాలకు అధికంగా లైసెన్స్ అందజేశారు. మండలంలో పెదపూడి, మొవ్వ, కోసూరు, కాజ, నిడుమోలు గ్రామాలలో వీటిని ఏర్పాటు చేశారు. అయితే రెండు రోజులు క్రితం వరకు కురిసిన వర్షాలతో రైతులు ఇబ్బందులు పాలవడం కూడా ఈ విక్రయశాలలకు గ్రహణం పట్టినట్టుగాభావిస్తున్నారు. దీనితో అధిక శాతం మందిలో దీపావళి బాణాసంచా కాల్చుకోవడానికి అంత ఆసక్తి చూపిస్తున్న దాఖలాలు కాన రాలేదు. గతంలో నెలరోజులు ముందు నుంచే పిస్తోలు బిళ్ళల మోతలు, డాం-డాం- అంటూ అవ్వాయిచువ్వయి మోతలతో దద్దరిల్లే గ్రామాలు ఈ ఏడాది ఆ సంఘటనలు భూతద్దం పెట్టి వెతికినా కనబడలేదు. ఈ ఏడాది వాతావరణం అనుకూలంగా ఉండటమే కాకుండాప్రతి దుకాణంలో 70 నుంచి 80 శాతం వరకు రిబేటు ఇస్తామంటూ పేర్కొంటున్నా గతంలో మాదిరిగా ఉరుకులు పరుగులు లేవు. లైసెన్స్ దారులు చివరకు పండగ రోజైన ఆదివారంపైనే అమ్మకాలఆశలు పెంచుకున్నారు.

కలాంను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుడివాడ : జనాబ్ మౌలానా అబుల్ కలామ్ అజాద్ చేసిన సేవలు ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జనబ్ మౌలానా అబుల్ కాలాం అజాద్ జయంతిని పురస్కరించుకొని మునిసిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మథర్‌థెరిస్సా యాకోబియా స్కూల్, బేసిక్ పౌండేషన్ సంయుక్త అధ్వర్యంలో నేషనల్ ఎడ్యుకేషన్‌డేను, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అలీ, సిపియం నాయకులు ఆర్‌సిపి రెడ్డిలు పాల్గొని విద్యార్థులకు పలు బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో తాజుద్దీన్, రహీం, తాహిర్ భాష, షేక్ ఇస్మాయేల్, తదితరులు పాల్గొన్నారు. మానవత అధ్వర్యంలో స్థానిక వేణుగోపాల దేవస్థానంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవత జిల్లా అధ్యక్షులు పొట్లూరి వీరశేషగిరిరావు, జిల్లా కార్యదర్శి సీతాల ప్రసాద్, కోశాధికారి వడ్డీ రాజేశ్వరరావు, గుడివాడ అధ్యక్షులు దండమూడి జయలక్ష్మి , వైస్ చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, సభ్యులు చంద్రశేఖర్, కోన రామారావు తదితరులు పాల్గొన్నారు.

7 నుండి బీసీల ఆత్మగౌరవయాత్ర

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో బీసీల పరిస్థితి స్వాతంత్ర్యం రాకముందు ఏలా ఉందో నేడు అలానే ఉందని అన్ని రాజకీయ పక్షాలు తమ అధికారం కోసం బీసీలను ఓటు బ్యాంకు గానే ఉయోగించుకోవటం అధికారంలోకి రాగానే దించి వేయటం జరుగుతుందని జాతీయ బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళారావు యాదవ్ ఆరోపించారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల కోసం అనేక ఉద్యమాలు చేశామని, బీసీల కోసమే పని చేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా బీసీలు 60 శాతం ఐగా ఉన్నారని, బీసీల రాజ్యాధికారం కోసం మరో స్వాతంత్ర పోరాట రథయాత్ర చేస్తామని అన్నారు. రాబోయే ఎన్నికలలో 90 అసెంబ్లీ స్థానాలు, 13 ఎంపీ సీట్లు ఏ పార్టీ కేటాయిస్తే ఆ పార్టీకే తమ మద్దతు ఉంటుదన్నారు.జాతీయస్థాయిలో 275 ఎంపీ సీట్లు ఇవ్వాలన్నారు మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీలకు మహిళ సబ్ కోటా కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం జనగణనలో కుల గణన చేయాలన్నారు. డిసెంబర్ 7 నుండి నుండి ఇచ్చాపురం నుండి తిరుపతి వరకు 100 నియోజకవర్గాలలో 40 రోజులు పాటు మరో స్వతంత్ర పోరాట రథయాత్ర చేస్తామని, ఈ యాత్రలో అన్ని పార్టీలలో పనిచేస్తున్న బీసీ నాయకులు కార్యకర్తలు, అన్ని బీసీ సంఘాలు, అన్ని కుల సంఘాలు ఈ కార్యక్రమములో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు యలగాల నూకానమ్మ మాట్లాడుతూ మాది బీసీల ఆత్మ గౌరవ ఉద్యమమన్నారు. ప్రతి రాజకీయ పార్టీ బీసీలకు తాయిలాలు ఇస్తుందని, అధికారం లేని పదవులు ఇస్తున్నారన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలకు మంత్రులకు సైతం గౌరవాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ ఆవుల వెంకట నరసింహారావు,రాష్ట్ర యువజన అధ్యక్షులు గూడూరు నాని ముదిరాజ్,వనపల్లి సీతాదేవి,తదితరులు పాల్గొన్నారు.

చంద్రమోహన్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-పమిడిముక్కల: సినిమా రంగంలో లక్కీ హీరో గా ఎంతో మంది హీరోయిన్లు కి జీవితం ఇచ్చి హాస్య నటుడు గా ప్రజల గుండె ల్లో నిలిచిన విలక్షణ నటుడు చంద్రమోహన్ (78) మృతి చెందారనే వార్త పమిడిముక్కల వాసులు జీర్ణించుకోలేక పోతున్నారు.మల్లంపల్లి చంద్రశేఖర్ రావు (చంద్రమోహన్) పమిడిముక్కల గ్రామంలో వీరభద్ర శాస్త్రి శాంభవమ్మ దంపతులు కు 1947 ఏడవ సంతానం .ఈయన బాల్యం విద్యాభ్యాసం పమిడిముక్కల, మేడూరు పాఠశాలలో కొనసాగింది.పి.యు.సి.మచిలీపట్నం హిందూ కాలేజీలో పూర్తి చేసి బాపట్ల వ్యవసాయ కాలేజీ లో బి.ఎస్.సి. పూర్తి చేశారు. చంద్రమోహన్ సోదరుడు దుర్గా ప్రసాద్ ప్రస్తుతం పమిడిముక్కల లోనే నివాసముంటున్నారు.ఆయన సాన్నిహిత్యం తో వున్న వారు పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.కాగ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార రాజా దివంగత నాయకుని చిత్రం పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రమోహన్ నటించిన చిత్రాలు ఎక్కువగా చూసే వారమని కృష్ణా జిల్లా వాసులు చలనచిత్ర రంగంలో చాలా మంది ఉన్నారని, నందమూరి తారక రామారావు అక్కినేని నాగేశ్వరరావు, నిర్మలమ్మ, పరుచూరి బ్రదర్స్ మురళీమోహన్ తదితర నటులు ఉన్నారని ఇది పుణ్యభూమి ని అన్నారు.చంద్రమోహని కి ఇరువురు కుమార్తెలు లని కుటుంబ సభ్యులు తెలిపారు.

దీపావళి షాపుల తనిఖీ

విశాలాంధ్ర-కూచిపూడి : ముప్వ మండలంలోని దీపావళి బాణాసంచా దుకాణాలను శనివారం సాయంత్రం కూచిపూడి ఎస్సై డి సందీప్ తో కలిసి పామర్రు సీఐ వి.సుభాకర్ పరిశీలించి అమ్మకం దారులకు పలు సూచనలు ఇచ్చారు. దీనిలో భాగంగానే పెదపూడి వర్తక సంఘ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన లైసెన్స్ దారులతో మాట్లాడి తగు హెచ్చరికలు జారీ చేశారు. దుకాణాల పరిసరాలలో బాణాసంచా కాల్చరాదని హెచ్చరించారు. ప్రమాదవశాత్తు ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే మంటలను అదుపు చేయడానికి అవసరమైన పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తూ తనిఖీలు నిర్వహించారు.

ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-పెడన: ప్రేమాంజలి సోషల్ సర్వీస్ సేవలు నిరుపేదలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని సిస్టర్ హెలెన్ అన్నారు. ప్రేమాంజలి ఆధ్వర్యంలో శనివారం కట్లపల్లి గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలోడాక్టర్ అనిల్ 300 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా. మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ మాట్లాడుతూ వాతావరణాల ప్రభావం వలన దోమలు కుట్టి రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున మీ ఆరోగ్యాలు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రేమాంజలి సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఉర్దూ ఉపాధ్యాయుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా...

-ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఉర్దూ ఉపాధ్యాయుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని కృష్ణ,గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి హామీ ఇచ్చారు.డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135జయంతి వేడుకలు గాంధీనగర్‌లోని డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ రీ ఆర్గనైజ్డ్ టీచర్స్ యూనియన్-ఉపాధ్యాయ సేవాదళ్ సంయుక్త అధ్వర్యంలో నిర్వహించారు.ముందుగా మౌలాన్ అబుల్ కలామ్ ఆజాద్ చిత్రా పటానికి పూలమాలలు వేసి నివాళ్ళ అర్పించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉర్దూ ఉపాధ్యాయులకు జాతీయ విద్యా దినోత్సం శు భాకాంక్షలు తెలియజేశారు. ఆజాద్ స్వాతంత్ర్య వచ్చిన తరువాత దేశంలో మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రిగా పని చేసి ప్రతి ఒక్కరికి విద్యను అందించాలనే లక్ష్యం విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారన్నారు. విద్యా విధానాలలో పలు మార్పులు చేశారన్నారు. రాష్టంలో ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తెచ్చి ప్రతి పేద విద్యార్థికి విద్యను అందించలనే లక్ష్యంతో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి నాడు -నేడు కింద అనేక స్కూల్స్‌ను అభివృద్ధి చేశారన్నారు. అమ్మవడి, గోరుముద్ద, వసతి దీవెన, విద్యా దీవెన వంటి అనేక సంక్షమ పతాకాలు తెచ్చి విద్యా లో సములా మార్పులు తీసుకువచ్చారన్నారు. ఉర్దూ ఉపాధ్యాయులకు ప్రత్యేక డీస్సీ కావాలని కోరుతున్నారని ఈ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు.ఉమ్మడి కృష్ణా జిల్లా విద్యా శాఖ అధికారి తహెరా సుల్తానా మాట్లాడుతూ దేశంలో మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రి అబుల్ కలామ్ ఆజాద్ అన్నారు. అబుల్ కలామ్ ఆజాద్ ను ఒక కులానికి ,మతానికి సంబంధించినదిగా చూడకూడదు అన్నారు. ఆనాడు విద్యను అందరికీ అందించాలనే ఉద్దేశంతో అనేక మార్పులు తెచ్చిన మహొన్నత వ్యక్తి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అన్నారు.ఉర్దూ మధురమైన భాష అన్నారు. రాబోయే తరానికి మంచి ఉర్దూ విద్యను నేర్పించాలని అమె ఉర్దూ ఉపాధ్యాయుల ను కోరారు. ఈ కార్యక్రమానికి డెమొక్రాటిక్ పి.ఆర్.టి.యు అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను డి.శ్రీను అధ్యక్షత వహించగా యం.డి.సదాతుల్లా ఉర్దూ (డి.ఐ), కృష్ణా జిల్లా అధ్యక్షులు జీ.వి.యస్ ,పెరుమాళ్లగుంటూరు జిల్లా అధ్యక్షులు బందనాదం కుమార్ రాజు,యన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మర్రి ప్రభాకర్,యం.యస్.ఇమామ్ బాషా, వెంకటరెడ్డి, జోజయ, సుబ్రమణ్యం, అక్బర్ బాషా,తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో దీపావళి వేడుకలు



విశాలాంధ్ర-కూచిపూడి : గ్రామాలలో నరక చతుర్దశి వేడుకలు శనివారం రాత్రి జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా కూచిపూడి తదితరపలు ప్రాంతాలలో బాంబులతో తయారు చేసిన నరకాసురుని బొమ్మను దగ్ధం చేశారు. అలాగే పలువురు మతాబులు, కాకరపువ్వొత్తులు, తదితర బాణాసంచ సామాగ్రిని కాల్చుకొని ఆనందాలు వ్యక్తం చేస్తూ పండగ వేడుకలు జరుగుతున్నాయన్నారు

విద్యకు పునాది వేసిన కలామ్

విశాలాంధ్ర-ఉంగుటూరు : దేశంలో విద్యకు పునాదులు ఏర్పరిచిన విద్యావేత్త, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయం నందు ఘనంగా వేడుకలు నిర్వహించారు. సందర్భంగా అయన చిత్రపటానికి పూలా వేసి నివ్వాలర్పించారు. ఈ సందర్భంగా ఎం.పి.డి.ఓ జి.ఎస్.వి శేషగిరిరావు మాట్లాడుతూ అయన ఖిలాఫత్ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని దాదాపు 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించరని,స్వాతంత్ర్యం అనంతరం ఏర్పడిన మొదటి ప్రభుత్వంలో సుదీర్ఘంగా 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసి దేశంలో విద్యా సంస్కరణలకు విశిష్టమైన కృషిచేశారు. దేశంలో సమగ్ర విద్యా విధాన రూపకల్పనకు పునాదులు వేశారని ,ఆయన విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన తొలి ఐదేళ్ల కాలంలోనే ప్రతిష్టాత్మక సంస్థలతోపాటు ఖరగ్‌పూర్‌లో సాంకేతిక విద్యాసంస్థను కూడా ఏర్పాటు చేశారు. వీటితోపాటు స్వయం ప్రతిపత్తి సంస్థలైన భారతీయ సాంస్కృతిక సంబంధాల మండలి, సంగీత నాటక అకాడమీ, సాహిత్య అకాడమీ, ఆరట్స్ అకాడమీలను ఆయన స్థాపించారు. విద్యారంగానికి మౌలానా చేసిన సేవలకు గుర్తుగా 1992లో భారత ప్రభుత్వం ఆయనకు అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న' ఇచ్చి గౌరవించిందని అయన దేశానికి చేసిన సేవను కొనియాడారు. ఈ కార్యాలయములో నాగవరప్పాడు సర్పంచ్ షేక్ పెద నాగూర్ , ముస్లిం పెద్దలు , ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొనారు.

అబుల్ కలాం అజాద్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : స్వాతంత్ర్య సమరయోదుడు తొలి ప్రధాని, పండిట్ నెహ్రూ మంత్రి వర్గంలో తొలి విద్యాశాఖా మంత్రిగా ఎన్నో సేవలందించిన అబుల్ కలాం ఆజాద్ జయంతిని వైయస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు, ముస్లీం నేతలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఆజాద్ 135 వ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. 1888 నవంబర్ 11 న మక్కాలో జన్మించిన అబుల్ కలాం ఆజాద్ దేశంలో ఉన్న చారిత్రక , సామాజిక పరిస్థితులకు అనుగుణంగా పార్టీ అంశాలను నిర్ణయించడంతో కీలక పాత్ర పోషించారని, సహాయ నిరాకార ఉద్యమం, శాసనోల్లంఘనం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గోని అనేక సంవత్సరాలు కారాగార శిక్ష

అనుభవించారని భారత జాతీయ కాంగ్రెస్‌కు 1920, 1930,1940నుండి 1946 సంవత్సరాల్లో కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నారని 1992 లో భారత ప్రభుత్వం అత్యంత గౌరవ భారత రత్న పురస్కారంతో గౌరవించి ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా ప్రకటించి భారత జాతి తన గౌరవాన్ని చాటుకుందని పలువురు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా,జిల్లా ముస్లీం మైనారిటీ కార్యదర్శి హుస్సేన్ లంకమ్మ అమ్మవారి దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్ అన్నపరెడ్డి రామదాసు, మండల యూత్ కన్వీనర్ చింతపూడి బాలభాస్కర్, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు గరికిపాటి వెంకటేశ్వరరావు(బుల్లి), ముస్లిం మైనారిటీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రమోహన్ మృతికి సంతాపం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ప్రఖ్యాత చలనచిత్ర నటుడు చంద్రమోహన్ మృతికి తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు, శ్రీ కళాభారతి అధ్యక్షుడు శింగంశెట్టి చంద్రశేఖర్ తదితరులు సంతాపం వెలిబుచ్చారు. దాదాపు 932 చలన చిత్రాలలో వైవిధ్యభరితమైన పాత్రలను పోషించి మెప్పించిన అలనాటి గొప్ప నటుడు చంద్రమోహన్ అని అన్నారు. కథానాయకునిగా 175 చిత్రాలలో నటించడమే ఆయన నటనా ప్రతిభకు దర్పణంగా నిలుస్తుందని, అలానే పేరు గడించిన అప్పటి ప్రసిద్ధ కథానాయికలు ప్రారంభంలో ఈయన సరసన హీరోయిన్ గా నటించిన నటీమణులేనని తెలిపారు. ఆయన లేని లోటు సినీ రంగానికి తీరనిదని తెలిపారు.

వర్షాభావంతో కొట్టుమిట్టాడుతున్న రైతాంగాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర-నందిగామ : గ్రామీణ ప్రాంతాలలో రైతాంగం సాగునీరు లేక తీవ్ర వర్షాభావంతో కొట్టుమిట్టాడుతోందని, రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోని, పంటల భీమా పథకాన్ని వర్తింపజేసి, చేయూత అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. సూర్యదేవర నాగేశ్వరరావు భవన్లో శనివారం నందిగామ పట్టణ కమిటీ సమావేశం మన్నే నారాయణ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న దోనేపూడి శంకర్ ప్రసంగిస్తూ రాబోయే కాలంలో నందిగామ పట్టణంలో వార్డుల వారీగా పార్టీ నిర్మాణాన్ని విస్తరించాలని, ప్రజా సమస్యల పైన పోరాటం సాగించాలని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, ప్రభుత్వానికి ఎన్నికల ఆలోచన తప్ప ప్రజా సమస్యల పైన పట్టణ ప్రాంత ప్రజా సమస్యల పైన ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో డ్రైనేజీ శానిటేషన్ సమస్య తీవ్రంగా ఉందని నందిగామ నగర పంచాయతీ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నందిగామ నగర పంచాయతీకి ప్రభుత్వం నుంచి ఏ మాత్రం నిధుల సహకారం లేదని ఎమ్మెల్యేలకు ముందుగా అభివృద్ధి చిత్తశుద్ధి లేదని శంకర్ అన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు మాట్లాడుతూ నందిగామ పట్టణంలో సీపీఐని బలోపేతంగా నిర్మాణం చేసుకోవాలని, ఆ వైపుగా పార్టీ కార్యకర్తలు నిర్విరామంగా కృషి చేయాలని, పార్టీ శాఖలను పునరుద్ధరించాలని కోరారు. డిసెంబర్ 15లోగా 5 వార్డులలో పార్టీ శాఖలను నిర్మాణం చేయాలని మరియు నవంబర్ 20, 21వ తేదీన జరిగే కరువు నివారణ, కృష్ణా జలాల పునః పంపిణీపై సాగే 30 గంటల సీపీఐ నిరసన దీక్షల్లో పాల్గొనాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో నందిగామ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి, పట్టణ కార్యదర్శి వీరయ్య, మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చంద్రమోహన్‌కు ఏపీ ప్రజానాట్యమండలి నివాళులు

విశాలాంధ్ర-విజయవాడ : ప్రముఖ సినీ తెలుగు చలనచిత్ర నటులు చంద్రమోహన్ మృతికి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి విజయవాడ నగర సమితి తరుపున నాయకులు శనివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపింది. అనేక వందల చిత్రాలలో నటించి ప్రజానీకానికి మెప్పించి తనదంటూ ఒక సైనిని ఏర్పరచుకున్న చంద్రమోహన్ 1942 మే 23న కృష్ణా జిల్లా పమిడిముక్కలలో జన్మించారని సమితి నాయకులు పేర్కొన్నారు. 932 పైగా సినిమాలో నటించిన చంద్రమోహన్ కళామతల్లికి ఎంతో సేవ చేసినటువంటి గొప్ప నటుడన్నారు. చలనచిత్రం రంగం చంద్రమోహన్ ని కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు. వారి మృతికి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నివాళులర్పించారు. చంద్రమోహన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం ప్రకటించిన వారు ప్రజానాట్యమండలి నగర ఇంచార్జి లంక దుర్గారావు గౌరవ అధ్యక్షులు కేవీ భాస్కరరావు అధ్యక్షులు ఎస్కే నజీర్ కార్యదర్శి డి సూరిబాబు కాళ్ళ చిన్నప్ప రైల్వే రంగారావు తదితరులు ఉన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల శాఖా గ్రంథాలయంలో 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పంప్లేట్స్ ని గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు, రిటైర్డ్ లైబ్రేరియన్ రంగిశెట్టి వెంకటేశ్వర్లు,కె. శ్రీనివాసరావు, పాఠకులు కార్ల్ మాక్స్,బాల కోటయ్య, బ్రహ్మ చారి తదితరులు శనివారం ఆవిష్కరించారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

పలస్తీనాకు సంఘీబావం ప్రకటించిన వామపక్షాలు

విశాలాంధ్ర-విజయవాడ: పలస్తీనాపై ఇజ్రాయేల్ చేస్తున్న యుద్ధం కారణంగా వేలాది మంది ప్రజలు చనిపోతున్న సందర్భంగా పలస్తీనాకు వామపక్ష పార్టీలు సంఘీభావం ప్రకటించాయి. . వామపక్షాల ఆధ్వర్యంలో పలస్తీనాకు సంఘీభావ ప్రదర్శన శనివారం స్థానిక లెనిన్‌సెంటర్‌లో సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావులతో వివిధ పార్టీల నాయకులు ప్రసంగించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు ఆర్.పిచ్చయ్య, విజయవాడ నగర సహాయ కార్యదర్శి లంకదుర్గారావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సీహెచ్.బాబూరావు, సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కేవీ భాస్కరరావు, బుట్టి రాయప్ప, తాడి పైడియ్య, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు తూనం వీరయ్య, సంగుల పేరయ్య, దోనేపూడి సూరిబాబు, కొట్టు రమణారావు, ఓర్సు భారతి, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం.సాయికుమార్, ఆటోవర్కర్స్ యూనియన్ కార్యదర్శి గూడెల జనార్ధన్, మహిళా సమాఖ్య నాయకులు దుర్గాసి రమణమ్మ, సీపీఐ 6వ డివిజన్ కార్యదర్శి కనకారావు, సీపీఎం నాయకులు కె.ఉమామహేశ్వరరావు, దడాల సుబ్బారావు, పీఓడబ్ల్యు నాయకులు పద్మ, వామపక్ష పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తొలితరం కమ్యూనిస్టు సరోజిని మృతి

- నివాలర్పించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర-విజయవాడ : తొలితరం కమ్యూనిస్టు నేత, విశ్రాంత ఉపాధ్యాయురాలు దేవ సరోజిని(94) శనివారం విజయవాడలో మృతి చెందారు. ఎ ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు దేవ ముసలయ్య కజిన్ సోదరి. దేవ సరోజిని పార్థివ దేహాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జాతీయ కార్యదర్శి చలసాని అజయ్‌కుమార్, ఇండియన్ డాక్టర్ ఫర్ పీస్ అండ్ డెవలెప్‌మెంట్ వైద్యులు డాక్టర్ దేవ సుజాత, డాక్టర్ వి.సదానందం ఇతర నగర ప్రముఖులు ఉన్నారు. సరోజిని పూర్వ తూర్పుగోదావరి జిల్లా కోనసీమ ప్రాంతంలో దిండి గ్రామంలో 1930 మే 18న జన్మించారు.సరోజిని రాజోలు బాలికల పాఠశాలలో ఎస్ఎస్ఎల్‌సీ వరకు చదివి అనంతరం ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసి విజయవాడలో 30 సంవత్సరాలు మున్సిపల్ కార్పోరేషన్‌లో ఉపాధ్యాయులుగా సేవలు అందించారు. బాల్యంలోనే కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులై దేవ ముసలయ్యతో కలిసి బాలల సంఘం, విద్యార్థి సమాఖ్యలలో చురుగ్గా పాల్గొన్నారు. అజ్ఞాత కాలంలో పార్టీ నాయకత్వానికి విశేషసేవలు అందించారు. కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత దేవ వెంకట నర్సయ్య స్ఫూర్తిగా కమ్యూనిస్టు ఉద్యమంలో పని చేశారు. భర్త లాజరస్ పీడబ్ల్యూడీలో ఉద్యోగం చేసి కొద్ది సంవత్సరాల క్రితం చనిపోయారు. దేవ సరోజిని, లాజరస్ దంపతులకు ఐదురుగు సంతానం. పిల్లలందరూ ఉన్నత చదువులు చదివి విదేశాల్లోనూ, మనదేశంలోనూ స్థిరపడ్డారు. వీరి కుమారు మద్దా దేవదానం విజయవాడ న్యాయ సేవలందిస్తున్నారు. అల్లుడు దేవ వరప్రసాద్ ఐఏఎస్ అధికారిగా పదవీవిరమణ పొందారు.

సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించొద్దు : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): విజయవాడ నగరంలోని నారాయణ, శ్రీచైతన్య, రవీంద్ర భారతి తదితర కార్పొరేట్ పాఠశాలలు మరియు కళాశాలల్లో రెండవ శనివారం సెలవు దినం ఐనప్పటికీ కూడా తరగతులు నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు నగరంలో ఉన్న అన్ని పాఠశాలలు మరియు కళాశాలలకు చేరుకొని సెలవుపూట తరగతులు నిర్వహించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. యాజమాన్యంతో మాట్లాడి, విద్యార్థిని, విద్యార్థులను ఇళ్లకు పంపించేయాలని వారు డిమాండ్ చేశారు. దీంతో పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులను ఇళ్లకు పంపించేశారు. సెలవు రోజుల్లో తరగతుల నిర్వహణపై విద్యాశాఖ అధికారులు దృష్టిసారించి, చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంధగళ్ళ సాయి కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలు మరియు కళాశాలలు ప్రభుత్వ నియామ నిబంధనలను, తుంగలోకి తొక్కి సెలవు దినల్లో ఇష్టానుసారంగా తరగతులు నిర్వహించి, విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ర్యాంకులు సాధించలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, దీనికి బాధ్యత ఎవరిదని వారు ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో సెలవు దినాలలో తరగతులు నిర్వహిస్తే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు అయ్యప్ప, కే సాయికుమార్ ,రంజిత్, సుధీర్ , బ్రహ్మం, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : శ్రీ వెలిదండ్ల హనుమంత రాయ గ్రంథాలయం లో ఈనెల 14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయం కమిటీ అధ్యక్షులు డోగిపర్తి శంకరరావు తెలిపారు. శనివారం ఉదయం హనుమంతరాయ గ్రంథాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యవంతం చేసే దిశలో పుస్తకం కీలక పాత్ర పోషించిందని, విజ్ఞానాన్ని పెంచే పాఠశాల కళాశాలల పుస్తకాలతో పాటు సామాజిక,, మానసిక వికాసాన్ని కలిగించే పుస్తకాలు, ఆధ్యాత్మిక, కళలు, క్రీడలు అనేక పుస్తకాలకు భాండాగారమైన గ్రంథాలయాలు జ్ఞాన కేంద్రాలని అన్నారు. దాదాపు 9 దశాబ్దాల నాటి హనుమంతరాయ గ్రంథాలయం పునర్వైభవం పొందేందుకు పాఠకులకు, పుస్తక ప్రియులకు చదివేందుకు అనుకూల వాతావరణం కల్పిస్తూ దాదాపు 30 లక్షలు ఖర్చుపెట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో గ్రంథాలయ అభివృద్ధి పర్యవేక్షకులు బెల్లపు బాబ్జి, కమిటీ కార్యదర్శి నీలం దుర్గారావు లు పాల్గొన్నారు.

రోడ్ల వెంట వాహనాల్లో నిద్రించేవారే టార్గెట్

- రూట్ మార్చిన దొంగలు
- నగర పరిధిలో ఒకేరోజు రెండు ప్రాంతాల్లో ఈ తరహా చోరీలు
- రూ.20వేలు నగదు, సెల్‌ఫోన్ అపహరణ

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: దొంగలు రూట్ మార్చారు. రోడ్ల వెంబడి లారీలు, ఇతర వాహనాలు నిలుపుకొని నిద్రిస్తున్నవారిని లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ తరహా చోరీలు విజయవాడ నగర పరిధిలో శుక్రవారం రాత్రి రెండు ప్రాంతాల్లో జరిగాయి. సేకరించిన వివరాల ప్రకారం... మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌కు చెందిన ఇద్దరు అన్నాదమ్ములు బొలేరో వాహనంలో రగ్గులు విజయవాడ తీసుకువచ్చి విక్రయిస్తున్నారు. వారు పాయకాపురం చెట్టు సెంటర్‌లో శుక్రవారం రాత్రి వ్యాపారం ముగిసిన తర్వాత తమ వాహనం పక్కనే దోమతెర కట్టుకుని నిద్రపోయారు. తెల్లవారుజాము సమయంలో గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు వచ్చి నిద్రిస్తున్నవారిలో ఒకరి జేబు కత్తిరించి రూ.10వేలు నగదు, సెల్‌ఫోన్ తీసుకున్నారు. ఈ సమయంలో బాధితుడికి మెలకువ వచ్చి చూడగా దుండగులు బైక్‌పై పారిపోయారు. బాధితుడు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.

మహారాష్ట్ర నుంచి వచ్చిన లారీ డ్రైవర్ జేబు కత్తిరించి...

మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి ప్లాస్టిక్ సామగ్రి లోడుతో గన్నవరం వెళుతున్న లారీని డ్రైవర్ రాత్రి 11 గంటల సమయంలో గొల్లపూడి వద్ద నిలిపి క్యాబిన్‌లోనే నిద్రపోయాడు. కొద్దిసేపటికి గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి డ్రైవర్ జేబు కత్తిరించి రూ.10వేలు తీసుకుని పారిపోయారు. ఈ ఘటనపై కూడా బాధితుడు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.

కవులు మానవ అభ్యున్నతికి రచనలు చేయాలి

-సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పిల్లగొల్లళ్ళ శ్రీలక్ష్మి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కవులు సమాజం ఎలా అభివృద్ధి చెందాలో దానిపై దృష్టి సారించాలన్నారు శనివారం సాయంత్రం విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో క్రైస్తవ సాహిత్య అకాడెమీ 17వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పిల్లంగొల్ల శ్రీలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ సమాజంలో మానసిక ఒత్తిడి దురలవాట్లు అసాంఘిక కార్యకలాపాలు పోవటాని మారు కలంకు పదును పెట్టాలన్నారు. ఈ సభలో జె వి రామకృష్ణ వి ఎం సి ఇంజనీర్ (రి) బిషప్ కెన్నెడీ. పోతేదార్ తదితలున్నారు

గుణాత్మక విద్యకు మార్గదర్శి కలాం : సీపీ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు సీపీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతి రాణా పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యా వ్యవస్థ ప్రపంచంలోనే అత్యుత్తమమైనదని, దీనికి బీజం వేసిందని అబుల్ కలాం ఆజాద్ అని రాణా అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా నవంబర్ 11న మన దేశంలో "జాతీయ విద్యా దినోత్సవాన్ని" జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ విశాల్‌గున్ని, సీఎస్‌బీ సీసీఆర్‌బీ, సీపీవో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు జిల్లా జట్ల ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : కృష్ణాజిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని బాక్సింగ్ ఇన్ షాడో స్పోర్ట్స్ ఫిట్నెస్ క్లబ్ లో జిల్లా పురుషుల, మహిళల బాక్సింగ్ జట్లను శనివారం ఎంపిక చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఉమ్మడి వీరరాఘవులు తెలిపారు. ఎంపిక చేసిన క్రీడాకారులు ఈనెల 13 నుంచి 15 వరకు విశాఖపట్నంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ ఎంపికలను జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చీఫ్, బాక్సింగ్ ఇన్ షాడో స్పోర్ట్స్ ఫిట్నెస్ క్లబ్ ప్రెసిడెంట్ కోచ్ ఎన్ హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనట్లు తెలిపారు. అనంతరం ఎంపికైన క్రీడాకారులను అసోసియేషన్ కార్యదర్శి కె.వి చైతన్యకుమార్ , కోశాధికారి బి బాలాజీ, కార్యనిర్వాహక కార్యదర్శి బి.రాజారమేష్‌లు అభినందించి రాష్ట్రస్థాయి పోటీల్లో సైతం రాణించాలని కోరారు. ఎంపికైన జట్టుకు కోచ్‌గా బి. రాజారమేష్, మేనేజర్‌గా దశరథ్ వ్యవహరిస్తారన్నారు.

పురుషుల జట్టు : శ్రవణ్ కుమార్, జి. రామయ్య, సాయి కిరీటి, వి.ధనుష్, హెూసన్నా క్రౌన్, హర్ష, పృథ్వీ రాజ్, సురేంద్ర.

మహిళల జట్టు : దీపిక, ఎం. శంఘవి

టిక్కెట్ చెకింగ్ డ్రైవ్‌తో రూ.16.71 లక్షల జరిమానా

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ డివిజన్‌లో మెగా టికెట్ చెకింగ్ డ్రైవ్ నిర్వహిగా ఒక రోజులో అక్రమ ప్రయాణాలపై 2,476 కేసులు నమోదు చేసి వారి నుండి రూ.16.71 లక్షలు జరిమానా విధించటం జరిగిందని డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ రాంబాబు వావిలపల్లి తెలిపారు. శుక్రవారం రాజమండ్రి రైల్వేస్టేషన్‌లో దాదాపు 101 మంది టిక్కెట్ తనిఖీ సిబ్బంది,8 మంది ఆర్పీఎఫ్ సిబ్బందితో తనిఖీలు చేయగా అక్రమ ప్రయాణాలపై 2,476 కేసులు నమోదు చేసి వారి నుండి రూ.16.71 లక్షలు జరిమానా విధించామన్నారు.అంతే కాకుండా ప్రయాణికులు రైల్వే అనుమతించిన ప్రవేశ ద్వారాలు ద్వారానే రాకపోకలు సాగించాలని అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే జరిమానాలు చెలించవలసి ఉంటుందని అలాగే రైల్వేస్టేషన్‌లోకి ప్రతి ఒక్కరు ప్రయాణ టిక్కెట్ గాని ప్లాట్‌ఫామ్ టిక్కెట్ ఉండాలన్నారు. టిక్కెట్ కోసం క్యూలైన్‌లో నిలబడకుండా మొబైల్ ఫోన్‌లో యుటీఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని పెపర్‌లెస్,నగదు రహిత లావాదేవిలను ప్రోత్సహించాలన్నారు.ప్రతి ఒక్కరు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఉపయోగించాలని అలాగే ప్రయాణికులు సులభవమైన వస్తువులను తమతోపాటు తీసుకువెళ్ళవచ్చు అధికబరువు ఉన్నవాటిని లగేజి బుక్ చేయాలని అవగాహన కల్పించారు.

ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల అన్నదానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆంధ్రాబ్యాంక్ ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆంధ్రాబ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆద్వర్యంలో మాతృదేవోభవ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఎదుటి వారి ఆకలి తీర్చేప్రయత్నం చేయాలని ముఖ్యఅతిధి గా విచ్చేసిన ఆంధ్రాబ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వి జగన్ మోహనరావు అన్నారు. అనాథలు, దివ్యాంగులు, వృద్ధులకు అన్నదానం చేయడం సంతోషకరమన్నారు. అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ పి నారాయణ రావు మాట్లాడుతూ ఆంధ్రాబ్యాంకు శతాబ్ది ఉత్సవాలలో భాగంగా సంవత్సరకాలంగా పేదలకు కంటి ఆపరేషన్లు, కుత్రిమ అవయవాలు పంపిణీ, విద్యార్థులకు సహకారం అందించామన్నారు. అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు బిఎ రాజు, ఎం.వి.ఎస్ శర్మ, ఎల్‌విఎస్ కామేశ్వరరావు, కే.శివప్రసాద్, డాక్టర్ బ్రహ్మదేశం వసంతకుమార్, గుర్రం ఏడు కొండలు, కొండాయగుంట రాము, ఆశ్రమ నిర్వాహకురాలు దుర్గ, జ్ఞానానందనం తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గంపలగూడెం : మండలంలోని పెనుగొలను శాఖా గ్రంథాలయం, మరియు స్థానిక శాఖ గ్రంథాలయం నందు ప్రఖ్యాత పండితుడు, ప్రముఖ కవి, స్వాతంత్ర సమరయోధుడు జనాబ్ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ యొక్క జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ అధికారి నాగేశ్వరరావు, పెనుగొలను గ్రంథాలయ అధికారిని జె .శ్రీలత, విద్యార్థిని, విద్యార్థులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, మరియు రిటైర్డ్ ఎంఈఓ వి ."శేషి రెడ్డి , షిరిడి సాయిబాబా సేవాసమితి వి. వి .యస్ .నారాయణ రావు , మరియు ప్రవేట్ ఉపాధ్యాయు లు టి. నాగరాజు ,,గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధికోసమే విశ్వరూప మహాసభకు ప్రధాని

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : తెలంగాణ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలనే కుట్రతో మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న మాదిగల విశ్వరూప మహా సభలో పాల్గొనడానికి ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్నారని,సుప్రీం కోర్టు కొట్టివేసిన వర్గీకరణపై మాట్లాడతారని ఎంపీ లక్ష్మణ్ మాట్లాడడం చాలా దారుణం,దుర్మార్గం అని పి.వి.రావు మలమహానాడు జాతీయ అధ్యక్షులు పందు అశోక్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ధర్నాచౌక్ వద్ద అశోక్ కుమార్ అధ్వర్యంలో ఎస్.సి వర్గీకరణ ప్రయత్నాలకు వ్యతిరేకంగా నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని అయ్యి ఉండి కేవలం తెలంగాణ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందడం కోసం ఎస్.సి.లో ఒక వర్గానికి కొమ్ముకాయడం అంటే మిగతా కులాలను విస్మరించడమే అవుతుందన్నారు. ఎస్.సి వర్గీకరణపై ఇతర రాజకీయ పార్టీలు తమ స్పష్టమైన వైఖరిని తెలపాలని డిమాండ్ చేశారు.ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎస్.సి. వర్గీకరణకు మద్దతిచ్చే ఏ రాజకీయ పార్టీ వారినైనా భూస్థాపితం చేస్తామని అన్నారు. ఈ ధర్నాలో మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు పెయ్యల పరశురాముడు, ఏపి రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మారపు సూర్యవరప్రసాద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మల్ల నరసింహారావు,శీలం స్వరూపారాణి, కృష్ణాజిల్లా అధ్యక్షులు పంతగాని సురేష్, సామా బాబురావు,నాతి శ్రీనివాసరావు,పోతుల నాగరాజు, జల్లిశ్రీనివాసరావు, మారెళ్ళ సోమరాజు, మూలే మేఘరాజు, ఎం.వి.వి.సత్యనారాయణ, బి.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సంగీత నృత్యాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : శ్రీ సద్గురు సంగీత సభ 30వ వార్షికోత్సవం సందర్భంగా 8 రోజుల పాటు ఘంటసాల సంగీత నృత్యకళాశాల ప్రాంగణంలోని కళావేదికపై జరుగుతున్న సంగీత మహోత్సవాల్లో చివరి రోజు శనివారం సాయంత్రం మార్దంగిక మహారాణి దండమూడి సుమతీరామమోహన రావుకు సద్గురు సంగీత విద్వన్మణి బిరుదు ప్రదానం జరిగింది. అత్యున్నతమైన దండమూడి రామమోహనరావు సంప్రదాయ బాణిని ఆయన భార్యగా ఆ బాణీని యథాతథంగా పోషిస్తూ భారతదేశంలోనే మొట్టమొదటి టాప్ గ్రేడ్ మహిళా మృదంగ విద్వాంసురాలిగా గుర్తింపు పొంది ఏడు దశాబ్దాల మృదంగ జీవన ప్రస్థానంలో అఖండ కీర్తినార్జించగా లెక్కకు మించి అవార్డులు, బిరుదులు, పురస్కారాలు ఆమె సరసం చేరి పద్మ పురస్కారాన్ని అందుకునేట్లు చేశాయి. సభాధ్యక్షునిగా బివిఎస్ ప్రకాష్ వ్యవహరించగా ముఖ్యఅతిథిగా ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు కృష్ణకుమారి విచ్చేసి బిరుదు స్వీకర్త మృదంగ వాద్య వైదుష్యాన్ని కొనియాడుతూ ప్రసంగించారు. సుప్రసిద్ధ గాత్ర సంగీత విద్వాంసులు, నిస్వార్థ సంగీత సేవా తత్పరులు మోదుమూడి సుధాకర్ అభినందనలు తెలిపారు. సభానంతరం అదే వేదికపై ప్రముఖ కూచిపూడి యువ నాట్యాచార్యుడు చింతా రవిబాలక్రిష్ణ నృత్య దర్శకత్వంలో ఆయన శిష్య బృందంతో ప్రదర్శితమైన భక్త ప్రహ్లాద కూచిపూడి యక్షగాన ప్రదర్శన భక్తి పవిత్రంగా ఉండాలని, కోరికతో కాకుండా ఆర్తిగా శరణాగత తత్వంతో భారం భగవంతునిపై వేసి భగవన్నామ స్మరణ చేస్తూ జీవించాలనే నిజ భక్తి తత్వాన్ని తెలుపుతూ ప్రదర్శితమైంది. వెంపటి సత్య వరప్రసాద్, పి తపస్విని, డాక్టర్ చింతా రవిబాలకృష్ణ, వి లలిత, వర్షిత వర్మ, దాక్షాయణి, శరణ్య, శ్రీరామ లీల తదితరులు వారి పాత్రలను పోషించి నర్తిస్తూ రసవత్తరంగా ప్రదర్శించారు.

సంక్షేమం అనే పదానికి ప్రతిరూపమే....

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : ఆంధ్ర రాష్ట్ర ప్రజలను నవమోసాలతో నయవంచన చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నె వెంకట్ నారాయణ ప్రసాద్ అన్నారు. ఇబ్రహీంపట్నంలోని మల్లెల శ్రీనివాస్ రావు నివాసంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను తీసుకువచ్చింది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఒక్క తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, రాజకీయాలంటే ప్రజాసేవని ప్రజాసేవే పరమావధిగా పనిచేసేవారిని పాలకులుగా ఎన్నుకోవాలని కోరారు. ఆలీబాబా అరడజను దొంగలు మాదిరిగా తెలుగు ప్రజలు ప్రజాసేవ చేయడానికి ఎన్నుకున్న వైసిపి పాలకులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యే ప్రజాక్షేత్రంలోనికి వెళ్ళటానికే వెనకడుతున్నారంటే ప్రజలు నేటి ప్రభుత్వం పై ఎంతటి ఆగ్రహంతో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. ఉద్యోగస్తులను పార్టీ కార్యకర్తలుగా మార్చి టోపీలు పెట్టి జెండాలు పట్టించి తిప్పుతున్నారంటే ఇంతకంటే దుర్మార్గం ఉంటుందా అని ప్రశ్నించారు. ఈ చేతకాని దుర్మార్గపు సైకో ముఖ్యమంత్రిని రాష్ట్రం నుండి తరిమికొట్టాల్సిన అవసరం ప్రతి తెలుగు వారిపై ఉందని, జగన్మోహన్ రెడ్డి అనే పరిపాలన చేతకాని నరకాసురున్ని అధికారం నుండి దింపి ఇంటికి పంపిన తర్వాతే ఆంధ్ర రాష్ట్రానికి నిజమైన దీపావళి అని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో అసమర్థ ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోవడం ఖాయమన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అధోగతి పాలు చేసి, నిరుపేదలకు ఉపాధి కూడా లేకుండా చేసి, సంపద సృష్టించడం చేతగాని ఈ ముఖ్యమంత్రి పరిశ్రమలను కూడా రాష్ట్రం నుండి భయపడి బయటకు పోయేలా చేశాడని, ఈ పరిస్థితుల్లో ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి పౌరునిపై ఉందని భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే ఈ ముఖ్యమంత్రిని ఓటు అనే ఆయుధంతో సమాధానం చెప్పాలని కోరారు.

క్రీడలతోనే విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి

-ఆటలపై తల్లిదండ్రులలో అవగాహన పెరగడం ముదావహం

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల ప్రారంభంలో నూజివీడు డీఎస్పీ అశోక్‌కుమార్

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : క్రీడలు చదువులో ఒక భాగమని, క్రీడలలో పాల్గొనడ ద్వారానే విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి చెందుతాడని నూజివీడు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డిఎస్‌పి) ఈడా అశోక్ కుమార్ గౌడ్ అన్నారు. నిత్యం చదువుతో కుస్తీపట్టే వారికి ఆటలు మానసికోల్లాసాన్ని ఇస్తాయనిన తెలిపారు. ఈ నేపథ్యంలో ఇటీవల తల్లిదండ్రులలో ఆటలపై అవగాహన పెరగడం ముదావహమన్నారు. విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్‌ఐ), ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల అండర్ - 19 రెజ్లింగ్ చాంపియన్‌షిప్ కమ్ స్టేట్ టీమ్ సెలెక్షన్స్‌ను డిఎస్‌పి అశోక్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. అంతకుముందు 13 ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చిన రెజ్లింగ్ క్రీడాకారుల నుంచి అతిథులు గౌరవవందనం స్వీకరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డిఎస్‌పి అశోక్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు ఆటలలోనూ ప్రావిణ్యం సంపాదించాలని సూచించారు. అన్ని రంగాలలోనూ ప్రావిణ్యం ఉంటే, ప్రపంచంలో ఎక్కడైనా రాణించే అవకాశం ఉంటుందన్నారు. దీపావళి పండుగ రోజున అన్ని జిల్లాల నుంచి క్రీడాకారులు ఆటల పోటీలకు వచ్చారంటేనే తల్లిదండ్రులు తమ పిల్లలను ఏ విధంగా క్రీడలలో ప్రోత్సహిస్తున్నారో అర్థమవుతుందని చెప్పారు. క్రీడాకారులు గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించాలని, ఒడిన వారు అందుకు కారణాన్ని గుర్తించి, తదుపరి మ్యాచ్‌లలో ఆ తప్పు జరగకుండా చూసుకోవాలని సూచించారు. కుస్తీ పోటీ అంటేనే తెలివి తెటలు, చక్కని నైపుణ్యాన్ని ప్రదర్శించాలని చెప్పారు. విజయవాడ రూరల్ మండల జడ్పీటీసీ సభ్యుడు కె సువర్ణరాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చదువుతోపాటు క్రీడకలకు కూడా అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించడంతోపాటు ఉద్యోగవకాశాలు కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ డివిజన్ ఉప విద్యాశాఖాధికారి కెవిఎన్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర విభజన తర్వాత వరుసగా ఐదోసారి రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఉమ్మడి కృష్ణాజిల్లా ఆతిథ్యం ఇస్తున్నట్లు తెలిపారు. విద్యాశాఖ కూడా క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

నున్న జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి సిఎస్‌ఎస్‌ఎన్ రెడ్డి, స్కూల్ గేమ్స్ అండర్ - 19 కార్యదర్శి వి రవికాంత, శాప్ రెజ్లింగ్ కోచ్ మనోహర్, విజయవాడ రూరల్ మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు బొంతు సరోజిని, నున్న సొసైటీ చైర్మన్ పోలారెడ్డి చంద్రారెడ్డి, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధు నరెడ్ల సత్యనారాయణరెడ్డి, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యుడు కె కుమార్, పోటీల పరిశీలకుడు భూషణం, ఫిజికల్ డైరెక్టర్లు టి విజయ వర్మ, టి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

కమిటీ సహకారంతోనే కాకాని విగ్రహ పునఃప్రతిష్ఠ

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : జై ఆంధ్ర ఉద్యమానికి మార్గదర్శకుడు భారత స్వాతంత్ర సమరయోధుడు ఉక్కు వీర కాకానిగా ప్రజలు ముద్దుగా పిలుచుకునే కాకాని వెంకటరత్న విగ్రహాన్ని తిరిగి పునప్రతిష్టించేందుకు అందరూ వారి వారి స్థాయిలో సహకరించారని కాకాని ఆశయ సాధన సమితి సభ్యులు తెలిపారు. ఇటీవల కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో కాకాని విగ్రహాన్ని పునర్ ప్రతిష్టించేందుకు ఏకగ్రీవంగా తీర్మానం చేసిన నేపథ్యంలో అందుకు సహకరించిన తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నగరంలోని లబ్బీపేట లో ఉన్న స్వాతంత్ర సమరయోధుల భవనంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కృతజ్ఞత సభలో దేవినేని అవినాష్ ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాకాని ఆశయ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ తరుణ్ మాట్లాడుతూ మున్సిపల్ సమావేశంలో వైఎస్ఆర్సిపి ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ ప్రవేశపెట్టిన తీర్మానానికి ప్రతి ఒక్కరు ఏకగ్రీవంగా సంపూర్ణ మద్దతు తెలిపారని చెప్పారు. ఈ తీర్మానానికి తెలుగుదేశం పార్టీ కూడా నెలిబండ్ల బాలస్వామి నేతృత్వంలో అంగీకారం తెలిపింది అన్నారు. 2018లో నేషనల్ హైవే అధికారులు ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా విగ్రహాన్ని తొలగించడం జరిగిందని తిరిగి బెంజ్ సర్కిల్లోనే కాకాని వెంకటరత్నం విగ్రహాన్ని ప్రతిష్ట చేసేందుకు కౌన్సిల్ తీర్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. కమ్మ సేవా సమితి అధ్యక్షుడు గుమ్మడి రామకృష్ణ మాట్లాడుతూ కోస్టల్ బ్లడ్ లో యువత ఉద్యోగాలు సాధించి అభివృద్ధి చెందేందుకు పాఠశాలలు ఆసుపత్రుల ఏర్పాటు చేసిన కృషి ఎంతగానో దోహదపడిందన్నారు. అటువంటి మహానేత విగ్రహం పున ప్రతిష్ట అయితే ఎందుకు సహకరించిన రాజకీయ నాయకులు అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాకాని వెంకటరత్నం వర్ధంతి డిసెంబర్ 25 లోపుగా విగ్రహ ప్రతిష్టకు పూర్తి సహకారం తెలపాలంటూ ప్రత్యేక విజ్ఞాపన పత్రాన్ని దేవినేని అవినాష్కు సమితి సభ్యులు అందజేశారు.

అమ్రితసాయిలో క్యాంపస్ ప్లేసెమెంట్స్

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలం పరిటాల సమీపం లోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు చెన్నై కు చెందిన కొల్బెరా డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్ తెలియ చేసారు.కంపెనీ ప్రతినిధులు కళాశాల బీటెక్, ఎంసీఏ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వ్రాత పరీక్ష , గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్ మరియు హెచ్ ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులలో 14 మందిని కంపెనీ తరుపున డేటా అనలిస్ట్ లు గా ఎంపిక చేసి 3 లక్షల వార్షిక వేతనం నిర్ణయించి వారికి నియామక ఉత్తర్వులు అంద చేసారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్ మాట్లాడుతూ 2023 - 24 బ్యాచ్ విద్యార్థులలో 161 మంది ఇప్పటికే ఉద్యోగాలు సాధించటం తో పాటు 12 లక్షల ప్యాకేజ్ తో సత్తా చాటారని తెలియ చేసారు.ఎంపికైన విద్యార్థులను సెక్రటరీ %డ% కరెస్పాండంట్ శ్రీ కె . రామ్మోహన రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి. చిరంజీవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి, ప్లేస్మెంట్ కోర్డినేటర్ బి. రామారావు మరియు అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

14 నుంచి కేబీఎన్‌లో గ్రంథాలయ వారోత్సవాలు

- నగర స్థాయిలో విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కాకరపర్తి భావనారాయణ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైబ్రరీ సైన్సెస్ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 18వ తేదీ వరకూ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలను 14వ తేదీన జరిగే ప్రారంభోత్సవ సభకు జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు ముఖ్యఅతిథిగా హజరై వారోత్సవాలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అదే రోజు కేబీఎన్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్పెల్‌బీ, వక్తృత్వం పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. 15వ తేదీన నగరంలోని విద్యాసంస్థలకు చెందిన ఎనిమిది, తొమ్మిది, పది తరగతులకు చెందిన విద్యార్థులకు స్పెల్‌బీ, పోస్టర్ ప్రెజంటేషన్, ఏకపాత్రాభినయం (మై బుక్ మై లైఫ్) క్విజ్ పోటీలు ఉంటాయని తెలిపారు. 16వ తేదీన నగరంలోని కళాశాలల డిగ్రీ విద్యార్థులకు ట్రెడిషనల్ డ్రస్ పోటీలు, ఏ బుక్ ఇన్‌స్పైర్ మి, వక్తృత్వం, క్విజ్ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. 17వ తేదీన కేబీఎన్ కళాశాల డిగ్రీ, పీజీ విద్యార్థులకు పుస్తక పరిచయం, ట్రెడిషనల్ డ్రస్, వక్తృత్వం, క్విజ్ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. 18వ తేదీన ముగింపు సభలో బహుమతి ప్రదానోత్సవం ఉటుందని వివరించారు. పోటీలకు సంబంధించిన మరింత సమాచారం కోసం లైబ్రరీయన్ శ్రీనివాసరాజు ఫోన్ నంబర్ 9676685698కు సంప్రదించాలని కోరారు.

సామాజిక సాధికారిక యాత్రను అడ్డుకోండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : అధికార వైయస్సార్ సిపి ఈనెల 17వ తేదీ నుండి రెండో విడత సామాజిక సాధికారిక బస్సు యాత్రను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, విద్యార్థులు, మేధావులు అన్ని పార్టీలోని నాయకులు ఈ బస్సు యాత్రను అడ్డుకుని నిరసనలు తెలపాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ఫ్రాన్సిస్ రాజు ఇలుపునిచ్చారు.శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో సామాజిక సాధికారిక బస్సు యాత్రకు నిరసనగా దళిత,ప్రజా సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ఎస్సీ,ఎస్టీ ,బిసీ,మైనార్టీలను మోసం చేయటానికి ఎన్నికలకు ముందు సామాజిక సాధికారిక న్యాయ యాత్ర అంటూ ఒక బోగస్ యాత్ర చేపట్టిందని విమర్శించారు. జగన్ అధికారంలోకి వచ్చాక 981 పదవుల్లో 742 పదవులు ఒకే కులానికి చేరాయించినందుకా సామాజిక న్యాయం అని ప్రశ్నించారు.గతంలో ఎన్నడూ చూడని విధంగా దళితుపై హత్యలు, శరోమండనాలు, బోర్ డెలివరీలు చేసిన నిందితులకు శిక్షలు లేకపోవడం, ఎస్.సి.,ఎస్.టి.లపైనే అట్రాసీటి కేసులు నమోదు చేయడం,ఆ చట్టాన్ని నీర్వీర్య చేయటం,రాజ్యాంగ బద్ధమైన సంక్షేమ పథకాలను రద్దు చేయడం,నూతన విద్యా విధానం ద్వారా విద్యకు దూరం చేయడం, విదేశీ విద్యకు బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు తొలగించడం,అసైన్డ్ భూములను లాక్కోవడం, పేదల భూములు పెద్దలకు కట్టబెట్టడం, ఎస్.సి. సబ్ ప్లాన్: నిధులు దారి మళ్ళించి అందరికీ పంచడం, ఎస్.సి కార్పొరేషన్ మూడు ముక్కలు చేసి ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించకపోవడం, ప్రమోషన్లలో రిజర్వేషన్ లేకుండా చేయడం లాంటి దారుణాలు జరిగినప్పుడు మాట్లాడని మన ప్రజా ప్రతినిధులు ఇప్పుడు మన దళిత, గిరిజన, మైనారిటీ సమాజాన్ని ఉద్ధరించామని చెప్పడానికి బస్సులో బయలుదేరారు అని దుయ్యబట్టారు. జై భీమ్ పార్టీ నాయకులు పరసా సురేష్ మాట్లాడుతూ హత్యలు, శిరోమండనాలు, డోర్ డెలివరీలు చేసిన నిందితులకు పదవులు కట్టబెట్టడం ఏవిధమైన సామాజిక న్యాయం అని ప్రశ్నించారు. అట్రాసిటీ చట్టాన్ని నీరుగార్చి ఎస్సీ,ఎస్టీలపైనే ఆ కేసులు పెట్టడం సామాజిక న్యాయమా అన్నారు.అసైన్డ్ భూములు లాక్కొని, పేదల భూములు పెద్దలకు కట్టబెట్టడం, ఏసైన్మెంట్ భూముల ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిద్దాం అని పిలుపు నిచ్చారు.ఉద్యోగులకు 85వ రాజ్యాంగ సవరణను అనుసరించి ఇచ్చిన జీవో నెం.5,26 ను అమలు చేశారా అన్నారు. రాజ్యాంగ వ్యతిరేకంగా మిడిల్ లెవల్ ఆఫీసర్స్ కమిటీ ఇచ్చిన నివేదికను రద్దు చేశారాన అని ప్రశ్నించారు. దళిత క్రైస్తవులను ఎస్.సి. గుర్తింపు ఇచ్చారా, రాష్ట్ర బడ్జెట్లో బ్రాహ్మణ సంక్షేమ సంఘానికి 200 కోట్లు, ఆర్యవైశ్య సంక్షేమ సంఘానికి 100 కోట్లు కేటాయించి బీసీలకు 56 కార్పొరేషన్ పెట్టి,ఎస్సీకార్పొరేషను 3 ముక్కలు చేసి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం ఏ విధమైన సామాజిక నాయ్యం అని ప్రశ్నించారు.ఈ సమావేశంలో సామాజిక న్యాయ పోరాట సమితి అధ్యక్షులు పేరూరి మురళి కుమార్,సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు ఆలేటి మహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు, రెల్లి సంక్షేమ సంఘం అధ్యక్షులు సిరంశెట్టి నాగేంద్రరావు, దళిత మహాసభ నాయకులు పోలిమెట్ల దేవకాంతారావు, పరిరక్షణ సమితి అధ్యక్షులు మర్రి సుహన్ లాల్,గుంపుల సత్యకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారంటీ : బేగ్

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): బాబు ష్యూరిటి - భవిష్యత్ కు గ్యారంటీ అని టీడీపీ నాయకులు ఎం ఎస్ బేగ్ అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్(నాని) ఆదేశాలతో బాబు ష్యూరిటి - భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం శనివారం పాత ఎంబిజి, హెచ్ బీ కాలనీ అప్నా బజార్ నుండి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ జరిగిన కార్యక్రమంలో ఎంఎస్ బేగ్ పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద ప్రజలకు టీడ్కో ఇళ్ళు నిర్మిస్తామని, చంద్రబాబు హయాంలో నిర్మాణం పూర్తి చేశారని గుర్తచేశారు. జగన్ ప్రభుత్వం ఇళ్ళను మంజూరు చేయకుండా మరలా వారి దగ్గర నుండి డబ్బు గుంజలని ప్రయత్నం చేస్తుందని తెలిపారు. అభివృద్ధి అనేది అసలు ఈ డివిజన్లో ఎక్కడా జరగలేదని, డివిజన్లో ఎక్కడికక్కడ అపరిశుభ్రత అనేది పడక వేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యంగా అవుట్ డ్రైనేజీ, సైడ్ కాలువల నిర్మాణం గ పూర్తి చేయలేదని, దీని వలన చిన్నిపాటి వర్షం పడితే చాలు కాలనీ మొత్తం నీట మునగాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు, మురుగునీటి పారుదల లేక ప్రజల తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ అధ్యక్షురాలు యెదుపాటి రమణి, ప్రధాన కార్యదర్శి సీత చంద్రశేఖర్ , క్లస్టర్ ఇంచార్జ్ ఆలుగండ్ల సుబ్బారెడ్డి, యూనిట్ ఇంచార్జి కోడిబోయిన స్రవంతి, సయ్యద్ అలీ, అందెమేరీ, నాజీబ్, కాశీ, రియాజ్, పవన్, జిల్లా కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధాకృష్ణ , జిల్లా అధికార ప్రతినిధి బెవర సాయి సుధాకర్, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహ కార్యదర్శి బూర కనకరావు, మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరిత, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ హబీబ్, మరియు 42వ డివిజన్ టీం టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అమెజాన్ గ్రేట్ ఇండియా ఫెస్టివల్ 'ఫైనల్ డేస్'

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ధంతేరాస్ మరియు దీపావళి అనేవి భారతదేశంలో అత్యంత ఉత్సాహంగా ఉత్సాహభరితమైన ఫ్యాషన్‌తో జరుపుకునే రెండు పండుగలు. ధనేరస్ పండుగ సీజన్ ప్రారంభాన్ని సూచిస్తుంది. ప్రజలు సాంప్రదాయకంగా బంగారం, వెండి ఇతర విలువైన వస్తువులను కొనుగోలు చేసే రోజు. కుటుంబాలు తమను తాము అద్భుతమైన సాంప్రదాయ దుస్తులలో అలంకరించుకోవడానికి కూడా ఇది ఒక సందర్భం. దీపావళి, దీపాల పండుగ, అనుసరిస్తుంది. ప్రజలు తమ అత్యుత్తమమైన దుస్తులను ధరించడం ద్వారా వేడుకల స్ఫూర్తిని స్వీకరిస్తూనే ఉంటారు. ఎంబ్రాయిడరీ, ప్రకాశవంతమైన రంగులు మిరుమిట్లు గొలిపే ఉపకరణాలు దీపావళి సమయంలో ప్రధాన దశను తీసుకుంటాయి, ఎందుకంటే కుటుంబాలు బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడానికి విలాసవంతమైన విందులను ఆస్వాదించవచ్చు. ఈ ఉత్సవాలను మరింత ప్రత్యేకంగా చేయడానికి అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 'ఫైనల్ డేస్'తో ఇక్కడ ఉంది, ఈ పండుగ సందర్భాలలో అద్భుతమైన చివరి నిమిషంలో ఆఫర్లు అందాన్ని జోడిస్తుంది.

కర్ణాటక ఓపెన్ మాస్టర్స్ క్రీడల్లో ఆంధ్ర మహిళ ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ : గత శని ఆదివారాల్లో హుబ్లిలో జరిగిన కర్ణాటక ఓపెన్ మాస్టర్స్ క్రీడల్లో విజయవాడ క్రీడాకారిణి, అవార ఈత శిక్షణ-ప్రాణరక్షణ అకాడమిలో మహిళా-చిన్నారుల ఈతశిక్షకురాలు శకుంతలాదేవి సత్తా చాటారు. ఫ్రిస్టైల్ 400మీటర్లు, 200మీటర్లు, 100మీటర్లు, బ్యాక్రోస్ట్రోక్ 100మీటర్లు, ఫ్రిస్టైల్ రిలే అన్నిటిలో స్వర్ణం, కర్ణాటక జట్టుతో మిక్సడ్ రిలేలో రజితం సాధించారు. ఆంధ్రా నుండి మహిళా బృందం లేమితో కర్ణాటక రిలే జట్టుతో కూడి పతకం సాధించటం కొసమెరపు. నగరానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన ఈ క్రీడాకారిణిని అభినందించటానికి అవార సభ్యులు, నగర ఈతగాళ్ళు క్రీడాభిమానులు అభినందించారు.

తారా జువ్వలు పేలేనా ?

విశాలాంధ్ర-అవనిగడ్డ : దీపావళి ని పురస్కరించుకుని బాణాసంచా దుకాణాలను దివిసీమలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఒక్క అవనిగడ్డలోనే 29 మంది తాత్కాలిక లైసెన్స్‌లు ఫైర్, పోలీస్, రెవెన్యూ సిబ్బంది నుండి తీసుకున్నారు. శనివారం ఉదయం రెవెన్యూ, పోలీస్, ఫైర్ అధికారుల సూచనల మేరకు షాపులను ఏర్పాటు చేశారు. సాయంత్రం వరకు కూడా కొనుగోలు దారులు ఎవరూ లేకపోవడంతో షాపులు వెలవెలబోయాయి. గతంలో అవనిగడ్డలో 10 నుండి 13 షాపులకు మాత్రమే తాత్కాలిక లైసెన్స్‌లు తీసుకుని ఏర్పాటు చేసేవారు. ఈ సంవత్సరం రెట్టింపుకు పైగా లైసెన్స్‌లు తీసుకుని షాపులు ఏర్పాటు చేశారు. షాపుల వద్ద ఫైర్ ఇంజన్, ఫైర్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు సిబ్బందిని, మైన్ ఎనౌస్ కూడా ఏర్పాటు చేసి ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. గతంలో బాణా సంచా పేల్చేందుకు చిన్నారు, పెద్దలు సైతం పోటీలు పడేవారు. నేడు బాణా సంచా కాల్చడం అంటే డబ్బులను కాలుస్తున్నట్లుగా ప్రజల్లో అవగాహన రావడంతో బాణా సంచా కాల్చేందుకు చిన్నారులు సైతం ముందుకు రావడం లేదు. ఒకొక్క షాపు 1,50,000 నుండి 2,00,000 రూపాయలు వరకు పెట్టుబడులు పెట్టి లైసెన్స్ దారులు కొనుగోలు దారుల కోసం ఎదురుచూస్తున్నారు.

నగరాలను ప్రోత్సహించింది వైఎస్సే

నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): రాష్ట్రంలో నగరాల కులస్తులను ప్రోత్సహించింది వైఎస్ రాజశేఖరరెడ్డేనని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ అన్నారు. నగరాల యువజన సంఘం ఆధ్వర్యంలో చిట్టినగర్ శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కళ్యాణ మండపంలో విలేఖరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ పాల్గొని మాట్లాడుతూ విజయవాడ నగరంలో కొన్ని దశాబ్దాలుగా నగర కులస్తులకు అండగా ఆర్థిక పురోభివృద్ధి కోసం తమ్మిన పోతరాజు, మురిపిళ్ళ చిట్టి, పైలా సోమినాయుడు పణుకు శేషు కుల పెద్దలంతా అండగా నిలిచి తోడ్పడ్డారని కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా కొన్ని జిల్లాలో నగరాల కులస్తులకు బీసీ (డి)కుల సర్టిఫికెట్లు ఇచ్చిన ఫలితంగానే ప్రజాప్రతినిధులుగా అయ్యే అవకాశాన్నిచ్చిన పుణ్యాత్ముడు వైఎస్ఆర్ పేర్కోన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక శాసన సభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు చొరవతో కులాలవారీగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ నియమించటం జరిగిందని గుర్తు చేశారు. చిన్న కులాలకు ఆర్థిక అభివృద్ధికై కార్పొరేషన్ నిధుల ద్వారా చేయూత ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల నగరాల కులస్తులను బిసి(డి)లోకి చేర్చినందుకు ప్రజలందరి తరుపున జగన్ కు ధన్యవాదాలు తెలిపారు. తదుపరి యువజన సంఘం నాయకులు, 51వ డివజన్ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ మాట్లాడుతూ శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు. కనకదుర్గా దేవస్థానం మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు, బిసి రాష్ట్ర నాయకులు ఎన్ విరావు లు మాట్లాడారు. అనంతరం చిట్టినగర్ సెంటర్ వద్ద వైఎస్ఆర్, జగన్ చిత్ర పాటలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నగరాల దేవస్థానం అధ్యక్షులు లింగిపల్లి అప్పారావు, పోతిన బేసు, కోరగంజి భాను, ఈది యల్లారావు, గురుహనుమంతు, లాయర్ లు పిల్లా రవి, ఉమామహేశ్వరరావు, లింగిపల్లి రామకృష్ణ, మజ్జి శ్రీదేవి, శ్రీనివాసరావు, తమ్మిన హేమంత్, రాయన ఆదిబాబు, రాజగిరి సోమేశ్వరరావు, నగరాల కుల పెద్దలు, యువకులు తదితులున్నారు.

ఒలింపిక్స్‌లో బర్త్ కన్ఫర్మ్ చేసుకున్న బొమ్మదేవర ధీరజ్..

-బ్యాంకాక్ ఎంపిక పోటీల్లో రజిత పథకం కైవసం..

-ప్రపంచ పోటీని తట్టుకుని నిలబడుతున్న విజయవాడ వాసి...

-ఒలింపిక్స్ లో త్రివర్ణ పథకాన్ని ఎగరవేస్తానంటున్న ధీరజ్..

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : వచ్చే ఆదది ఆగస్టులో పారిస్ లో జరగనున్న ఒలింపిక్స్ లో పాల్గొనేందుకు ప్రముఖ అర్చరీ క్రీడాకారుడు బొమ్మదేవర ధీరజ్ తన బేర్తను కన్ఫామ్ చేసుకున్నాడు. ఒలింపిక్స్ లో పాల్గొనడానికి థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ లో శనివారం నిర్వహించిన పారిస్ ఒలింపిక్స్ లో పాల్గొనే వ్యక్తిగత కోట కాంటినెంటల్ సెలెక్షన్లో రజిత పథకం సాధించి వ్యక్తిగత ఒలింపిక్ బేర్తను ధీరజ్ అందిపుచ్చుకున్నాడు. విజయవాడలోని చెరుకూరు వాల్గా ఆర్చరీ అకాడమీలో స్వర్గీయ లెనిన్ వద్ద శిక్షణ తీసుకునీ అర్హత సాధించడం పట్ల క్రీడాకారుల నుండి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. గడిచిన 16 సంవత్సరాలుగా అంచలంచలుగా ఆర్చరీ, రికవర్ విభాగంలో భారత చాంపియన్ గా, ఏషియన్ గేమ్స్ రజిత పథక విచాతగా, ప్రపంచ ఛాంపియన్షిప్ లో టాప్ నాలుగవ ఆర్చర్ గా తన సత్తాను నిలుపు నిలబెట్టుకుంటూ వస్తున్న ధీరజ్ రిక్వెర్ విభాగంలో ఆధిపత్యం కనిపిస్తూ కొరియా వెలుకాడులను ప్రపంచ పోటీలలో నిలువరిస్తూ వారిని ఓడిస్తూ తన ర్యాంకును పెంచుకుంటూ ఆర్చరీ లోతొలి తెలుగు బిడ్డగా ధీరజ్ ఒలింపిక్స్ కు ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది ఆర్చరీలకు విలువిద్యలో పారిస్ ఒలింపిక్స్ ఎంపికైన తొలి పురుష ఆర్చర్గా ఘనత సాధించిన ధీరజ్ కు చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీ అధ్యక్షుడు చీఫ్ కోచ్ చెరుకూరు సత్యనారాయణ తో పాటు పలువురు క్రీడాకారులు పారిశ్రామికవేత్తలు నగరవాసులు ప్రశంసలు కురిపిస్తున్నారు. మరింత కఠినమైన శిక్షణ పొందడం ద్వారా పారిస్ ఒలింపిక్స్ లో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలని ఆశీర్వదిస్తున్నారు.

దివ్యాంగురాలికి శ్యామ్ కిషోర్ చేయూత

విశాలాంధ్ర-అవనిగడ్డ : శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు దివ్యాంగురాలికి చేయూత నందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని పులిగడ్డ బిసి కాలనీకి చెందిన నాగిడి వెంకటరత్నం కుమార్తె శివగంగ కు(దివ్యాంగురాలు) శనివారం శ్యామ్ కిషోర్ నాయుడు 7 వేల రూపాయల నగదును ఆర్థిక సాయంగా అందచేశారు. ఈమె గత కొద్ది రోజులుగా మెడ నరాల వ్యాధితో బాధపడుతూ మంచంలో నుండి కూడా లేవలేని దుర్భర జీవనం సాగిస్తుంది. గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న శ్యామ్ కిషోర్ నాయుడు శివగంగను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకోగా ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు డాక్టర్లు ఆపరేషన్ అవసరం అని చెప్పగా చేతిలో చిల్లిగవ్వకూడా లేదని చెప్పడంతో వెంటనే స్పందించిన శ్యామ్ కిషోర్ ఈ ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగిడి శివనాగేశ్వరరావు, నాగిడి రాంబాబు, తప్ప సురేష్‌తో పాటు పులిగడ్డ వాసులు పాల్గొన్నారు.